# PRTU TS

## ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం

## ఆదిలాబాద్ జిల్లా

ప్రభుత్వ గుర్తింపు జి.ఓ.యం.ఎస్. నెం. 604, విద్య తేది. 20-05-1978

ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ శాశ్వత సభ్యత్వము

G.O.Ms. 303, GAD (Ser. Wel) Dt. 22-06-1994

G.O.Ms. 256, GAD (Ser. Wel) Dt. 31-05-2002 ద్వారా సంఘం పేరు మార్చబడినది.

2015 ఫిబ్రవరి 1వ తేది ఆదివారం

జరుగు PRTU జిల్లా ద్వితీయ కార్యనిర్వాహక వర్గ సమావేశంలో ప్రవేశ పెడుతున్న

# ప్రధాన కార్యదర్శి నివేదిక

తేది. 31-08-2014 నుండి 31-01-2015 వరకు

**స్థలము**

జ్ఞాన సరస్వతీ గార్డెన్స్

G.S. Gardens

బాసర, జి॥ ఆదిలాబాద్.

**సమర్పణ**

పర్వతి సత్యనారాయణ

జిల్లా ప్రధాన కార్యదర్శి

ఆదిలాబాద్

Ph : 08732-231065 (Office) 08736-250733 (Resi.)
94402 41128 (Jeevan) 98664 99998, 98484 99998 (Parvathi)

www.parvathiprtu.yolasite.com e-mail : parvathi.prtu@gmail.com

To Receive Free SMS from PRTU-Adilabad. TYPE IN YOUR MOBILE
▸ START send to 9248948837
▸ FOLLOW PRTUADILABAD send to 9248948837
▸ @FOLLOW PARVATHIPRTU send to 51115

ప్రభుత్వ మండల/ జిల్లా పరిషత్తు, మున్సిపల్, ఎయిడెడ్, గిరిజన సంక్షేమ పాఠశాలల
ఉపాధ్యాయుల ఉజ్వల భవిష్యత్తుకు, సమస్యల పరిష్కారము కొరకు

# ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణలో

సభ్యులుగాచేరండి! సభ్యులుగా చేర్పించండి!!

## సభ్యత్వము రూ|| 100/-లు

(ఒక్క సంవత్సరమునకు)

చదవండి! చదివించండి!!

ఉపాధ్యాయ ఉద్యమ ఉద్దీపనలకు ఉపయుక్తమైన వివిధ విషయాలకు,
సంఘానికి దీప్తిని,సభ్యులకు స్ఫూర్తిని, చందాదారులకు సంతృప్తిని కలిగించే పత్రిక

# పంచాయితీరాజ్ ఉపాధ్యాయ

చందాదారులుగా చేరండి! విద్యా విషయిక మాసపత్రిక చందాదారులుగా చేర్పించండి!!

**వార్షిక చందా రూ|| 100/-** **జీవిత చందా రూ|| 1000/-**

To Receive Free SMS from PRTU-Adilabad. TYPE IN YOUR MOBILE

- START send to 9248948837
- FOLLOW PRTUADILABAD send to 9248948837
- @FOLLOW PARVATHIPRTU send to 51115

Mncl BEST Graphics 9618955625

# PRTU TS

Ph : 08732-231065
08736-250733

## ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం

బ్గ.నారీఖ.నా.శ్రీఊఊ.నా.ళీఖిశి.ష్ట్ర ఒప్పచ నార్లితిఎఅ త 504 001.

దారట్ల జీవన్
అధ్యక్షులు
ఫోన్ : 08732-231065
సెల్ : 94402 41128

పర్వతి సత్యనారాయణ
ప్రధాన కార్యదర్శి
ఫోన్ : 08736-250733
సెల్ : 98664 99998


## జిల్లా ద్వితీయ కార్యనిర్వాహక వర్గ సమావేశము

ృఊశ్రీఝేరా!

ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్టం, ఆదిలాబాద్ జిల్లా కార్యనిర్వాహకవర్గ సమావేశం తేది. 01-02-2015 ఆదివారం ఉ॥ 10.00గం॥లకు జ్ఞాన సరస్వతి గార్డెన్స్, బాసర నందు జిల్లా అధ్యక్షులు శ్రీ దారట్ల జీవన్ గారి అధ్యక్షతన నిర్వహించబడును.

కావున మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు వారి కార్యవర్గ సభ్యులు, జిల్లా, రాష్ట కార్యవర్గ సభ్యులు సకాలంలో విచ్చేసి సమావేశమును విజయవంతం చేయగలరని కోరుతున్నాను.

**జిల్లా ద్వితీయ కార్య నిర్వాహకవర్గ సమావేశము**
తేది. 01-02-2015, ఆదివారం
ఉ॥ 10.00 గం॥లకు
ఖ్థిటష : జ్ఞాన సరస్వతీ గార్డెన్స్ - బాసర,
ఆదిలాబాద్ జిల్లా

సంఘ సేవలో

పర్వతి సత్యనారాయణ
ప్రధాన కార్యదర్శి

### ముఖ్య అతిథులు

శ్రీ పేరి వెంకట్ రెడ్డి, రాష్ట అధ్యక్షులు
శ్రీ పులి సరోత్తం రెడ్డి, రాష్ట ప్రధాన కార్యదర్శి
శ్రీ కె. జనార్ధన్ రెడ్డి, శాసనమండలి సభ్యులు
శ్రీ పూల రవీందర్, శాసనమండలి సభ్యులు
శ్రీ బి. మోహన్ రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు

### ఎజెండా

- ★ అధ్యక్షుని తొలిపలుకులు
- ★ ప్రధానకార్యదర్శి నివేదిక- ఆర్థిక నివేదిక - సమర్పణ - చర్చ - ఆమోదము
- ★ ముఖ్య అతిథుల సందేశములు
- ★ అధ్యక్షుని అనుమతితో ఇతరములు

## అధ్యక్షా! మిత్రులారా!!

దక్షిణ భారతదేశంలో ఏకైక చదువులతల్లి దేవాలయం గల ప్రశస్తమైన బాసర పట్టణంలో జరుగుతున్న జిల్లా కార్యవర్గ సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పేరి వెంకటరెడ్డి గారికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పులి సరోత్తం రెడ్డి గారికి, శాసనమండలి ద్వయం శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, శ్రీ పూల రవీందర్ గార్లకు, మాజీ శాసన మండలి సభ్యులు, ఆల్ ఇండియా టీచర్స్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ శ్రీ బి. మోహన్ రెడ్డి గారికి, ఆదిలాబాద్ జిల్లా పి.ఆర్.టి.యు.టి.ఎస్. రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, జిల్లా కార్యవర్గ సభ్యులకు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు వారి కార్యవర్గ సభ్యులకు, సీనియర్ కార్యకర్తలకు **స్వాగతం – సుస్వాగతం.**

## ముందుమాట:

ఆదిలాబాద్ జిల్లాలోగల బాసర సరస్వతీమాత ఆలయం పత్యేకతను సంతరించుకున్న విషయం మనందరికి గర్వ కారణం. ఈ ప్రత్యేకతతో పాటు బాసర పట్టణానికి పి.ఆర్.టి.యు విషయంలో మరొక ప్రత్యేకత ఉంది. 1972లో ఆదిలాబాద్ జిల్లాలో పి.ఆర్.టి.యు. ఆవిర్భావం మరియు జిల్లా నలుమూలల సంఘ విస్తరణ ఈ బాసరక్షేత్ర పట్టణ కేంద్రంగా జరిగినదని తెలుపుటకు సంతోషిస్తున్నాను. అంతేకాకుండా నాటి వ్యవస్థాపకులు రాష్ట్ర స్థాయిలో పి.ఆర్.టి.యు. ఏర్పాటుకు కృషిచేసింది, ఇతర జిల్లాలకు విస్తరింపజేసింది కూడా ఈ పట్టణం నుండే అని తెలుపుటకు గర్వపడుతున్నాను. చదువుల తల్లి ఆశీస్సులతో సంఘ స్థాపనలో తీవ్రంగా కృషిచేసిన సంఘ వ్యవస్థాపకుల త్యాగఫలమే ఈ నాటి అజేయశక్తిగా ఎదిగిన పి.ఆర్.టి.యు. అని సగర్వంగా ప్రకటిస్తున్నాను.

17వ శతాబ్దం, ఆ తరువాత వెనుకబడిన ప్రాంతాల్లోని వనరులను దోపిడిచేయడానికి కొన్ని సామ్రాజ్యవాద దేశాలు ప్రపంచంలోని పలుప్రాంతాలను వ్యాపారం పేరున క్రమంగా ఆక్రమించి, రాజ్యాధికారాన్ని తీసుకున్నాయి. దాని ఫలితంగా ఆయా దేశాలు పలసలలోకి వెళ్ళిపోయినవి. సామ్రాజ్య వాదదేశాలు వారి వలసవాద ప్రత్యక్ష పాలనతో ఆయా ప్రాంతాల వనరులను అడ్డులేకుండా కొల్ల గొట్టినవి. భారతదేశం కూడ బ్రిటీషు పాలనలో దాదాపు రెండు శతాబ్దాలు దోపిడీకి గురయ్యింది. 20వ శతాబ్దం ప్రారంభంలో జాతుల స్వయం నిర్ణయాధికారం, స్వాతంత్ర్యం, హక్కులు, సమానత్వం లాంటి నూతన ఆలోచన విధానము పరిఢవిల్లింది. ఈ నూతన ఆలోచన ధోరణి కారణంగా ప్రపంచంలో వలసల ఆధీనంలోవున్న ప్రజలు స్వాతంత్ర్యం కోసం పోరాడి, స్వాతంత్ర్యాలను సాధించుకున్నారు. 20వ శతాబ్దం అర్థభాగం వరకు

స్వాతంత్ర్య పోరాటాలు దాదాపుగా విజయవంతమైనవి. ఇందులో భాగంగానే 1947లో భారతదేశ స్వాతంత్ర్యము సాధించి వలసపాలన విధానం పోయినప్పటికినీ, పెట్టుబడిదారి దేశాల సామ్రాజ్య వాద కాంక్ష పోలేదు. సామ్రాజ్యవాదం పెట్టుబడికి కీలకమైన మూలాంశము. అందుకని సామ్రాజ్య వాదం ప్రత్యక్ష వలస పాలన విధానానికి స్వస్తి చెప్పింది. 1980 తరువాత ప్రపంచ బ్యాంకు, ప్రపంచ వాణిజ్య సంస్థ లాంటి సంస్థలు నూతన ఆర్థిక విధానాలను అభివృద్ధి చెందుతున్న మరియు వెనుకబడిన దేశాలపై రుద్దింది. ఈ ఎత్తుగడలో భాగంగానే అభివృద్ధి చెందుతున్న మరియు వెనుకబడిన దేశాలు ఈ నూతన ఆర్థిక విధానాల ప్రపంచబ్యాంకు రొచ్చులో చిక్కుకున్నాయి. 1990 నుండి భారతదేశం కూడ ఈ నూతన ఆర్థిక విధానాలను అమలుచేస్తూ దాదాపు తన స్వతంత్ర్య స్పృహను కోల్పోయి ప్రపంచ బ్యాంకు ఆదేశాల ప్రకారము తన పాలనను సాగిస్తూ ఆర్థిక విధానాలు రూపొందించుకుంటుంది. సామ్రాజ్యవాద దేశాలు తమ పెట్టుబడి విస్తరణ జరగాలంటే ఆయాదేశాలలో ప్రజలు ఐక్యంగా ఉండ కూడదు అని కోరుకుంటాయి. ఇది సామ్రాజ్యవాద లక్షణాల్లో ఒక ప్రధానమైన అంశము. బ్రిటీషు వాళ్లు మనలను పరిపాలించినప్పుడు కూడ విభజించి పాలించు అనే విధానాన్ని మనలో అనైకత్యతను ఏర్పరచడానికి కొనసాగించారు. ప్రస్తుతం కూడ నూతన ఆర్థిక విధానాలు స్థిర పడాలంటే పెట్టుబడిదారి దేశాలు ఆయా దేశాల ప్రజలను విడదీసి అనైక్యత పరచడానికి "అస్థిత్వ భావన"ను వచ్చేలాగా మనకు తెలియకుండానే మీడియా ద్వారా మనలో బలపరిచారు. అస్థిత్వ భావన అంటే ఎవరికి వారే, ఏ వర్గానికి ఆవర్గము వారే, ఏ సమూహానికి ఆ సమూహం వారే తమ పరిస్థితులను బాగు చేసుకోవడానికి కృషి చేయటం, అందుకోసం వేదికలను ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లటం జరుగుతుంది. సైద్ధాంతికంగా ఈ అస్థిత్వ స్పృహ సరియైనదేనని ప్రజాస్వామిక విధానంలో భాగమేనని అనిపిస్తుంది. కాని ఈ రకమైన సామ్రాజ్యవాద ఎత్తుగడలోని అస్థిత్వ పోరాటాలు ప్రజల మౌళిక వసతులకోసం పోరాడే ఆలోచనకు, విధానానికి విఘాతం కల్పించి ఏ ఒక్కవర్గపు సమస్యలు పరిష్కరించబడని పరిస్థితికి తీసుకొస్తుంది. అంతర్జాతీయ పెట్టుబడికి కావాల్సింది కూడ ఇదే. మన రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యమం కూడ ఈ అస్తిత్వ ఉచ్చులో పడిపోయి తన పోరాట శక్తిని క్రమంగా బలహీనపడేలా చేసుకుంటుందని మీతో మనవి చేసుకుంటున్నాను. ఉపాధ్యాయులు ప్రస్తుతం ఉన్న పలు క్యాడర్ల ఉపాధ్యాయ వర్గాల ఈ అస్థిత్వ ఉచ్చులో నుండి బయటికి వచ్చి ఉపాధ్యాయ ఉద్యమాన్ని రాష్ట్రంలో సంఘటిత పరచకపోతే ఉపాధ్యాయులే తమ అస్థిత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని మీ దృష్టికి తెస్తున్నాను.

## సంఘ స్వభావము :

సంఘమనేది మానవులు కలిసిమెలసి ఉండవలెననే సహజ ప్రవృత్తి మూలంగా ఏర్పడింది. సమాన శ్రేయస్సు గల ప్రజల మొత్తం మీద దీనికి అభిప్రాయ ప్రకటనముంటుంది. జాతి చైతన్యం ద్వారా సంఘం సంఘటితమౌతుంది. కలిసి జీవించే ప్రజలు సమానంగానే యోచిస్తారు. పరస్పరం సహకరిస్తారు. ఒక సమాన ధ్యేయం లేదా యోజనకు గాను సమాన ప్రయత్నాలే చేస్తారు. సంఘం ఏ లక్ష్య సాధనకు అవతరించిందో విభిన్నమైన ఆ ప్రయోజనాలు నెరవేర్చడమే వీటి ఉద్దేశ్యం. సాంఘీక సంబంధాలు, జీవన సూత్రాల వంటివి. సంఘం మొత్తం మానవ జీవన సంపూర్ణ ప్రణాళికకు ప్రతినిధిగా ఉంటుంది. పరిపూర్ణ జీవన ప్రయోజనాలను నెరవేర్చడం కోసం అనేక లక్ష్యాలను నిర్వహించే అనేక సంఘాలతో ఉద్గ్రథితమై ఉంటుంది. సంఘానికి ఉద్దేశ్యాలు అనేకం. అందులో కొన్ని పెద్దవి, కొన్ని చిన్నవి. సంఘంలో ఉపాధ్యాయుడు తన అభీష్ట సాధనకు ప్రయత్నిస్తాడు. సంఘం ప్రాకృతికం, సహజ ప్రవృత్తి జన్యమూ. సంఘం ఉపాధ్యాయునికి స్వాభావికమైనది. తదనుగుణంగా దాని అభివృద్ధి, వికాసం దానంతటదే జరుగుతుంది. సంఘ నిర్మాణం స్థితి స్థాపకత కలది. ఇది దాని సభ్యుల స్వచ్ఛంద సహకారంపైన ఆధారపడి ఉంటుంది. సంఘమంటే ఒకరిపై ఒకరు ఆధారపడి జీవిస్తూ సామాన్య కార్యాల ద్వారా తమ తమ సమస్యలను పరిష్కరించు కోవడానికి ప్రయత్నిస్తూ ఉండే సముదాయం. సంఘం సముదాయాల తేనెపట్టు. అయితే ఏ సముదాయం సంస్థ లేకుండా పనిచేయలేదు. ఉపాధ్యాయులు వారి సర్వీసు పరమైన సమస్యల పరిష్కారం కొరకు, లక్షలాది హృదయాల నుండి కాంక్షితమై ఉద్భవించిన సంఘమే పి.ఆర్.టి.యు. రాజకీయ ఇజాలకు అతీతంగా, ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పురుడుపోసుకున్న సంఘం పి.ఆర్.టి.యు. ఇది ప్రజాస్వామ్య సంఘం. ఉపాధ్యాయుల అభిప్రాయాలకు అనుగుణంగా "హక్కులు – విధులు" అనే రెండు ప్రధాన లక్ష్యాలను నిర్ధారించుకొని నిర్ణీత లక్ష్యాల సాధన కొరకు ఆవిర్భవించింది.

## హక్కులు – విధులు :

మానవుని ఉత్తమ జీవనానికి ఆవశ్యకమైన పరిస్థితులను కల్పించే కొన్ని మౌళిక హక్కులు ఉన్నాయి. హక్కులు అనేవి మన సాంఘీక జీవనానికి అనివార్య ఆవశ్యకాలవుతాయి. అవి లేనిదే మానవుడు సంఘంలో తాను పూర్తిగా లబ్ది పొందలేడు. ఇతరులకు లాభదాయకం కాలేడు. హక్కులు మానవ వ్యక్తిత్వ సముచిత వికాసానికి, అభివృద్ధికి అవసరమైనవి. నిషేధాత్మక దృష్టితో చూస్తే, ఏ అవసరాలు లేకపోతే మానవుడు కొంత వాస్తవిక లబ్ది నుంచి వాంచితుడవుతాడో ఆ అవసరాలే హక్కులు,

చల చిత్తుడైన ఉన్నతాధికారిపై పూర్తిగా ఆధారపడి,ఏ హక్కులు లేకుండా జీవించే వ్యక్తి బానిసవుతాడు. ప్రకృతి మానవునికి తన కోరికలను తృప్తి పరచుకోవడానికి కొన్ని శక్తులనిచ్చింది. కాని ఆ శక్తులు హేతు శూన్యములైనవి కావు. విచక్షణా తర్కాలు లేని శక్తికి బలప్రయోగమని మరో పేరు. బల ప్రయోగానికి ఆధారం శారీరక బలము. బలం హక్కులను గుర్తించదు. శక్తిని ప్రయోగించడం సాధారణ జీవనానికి మార్గం కాదు. సాధారణ జీవనమంటే సర్వజన శ్రేయస్సు. అందరి హితాన్ని లక్ష్యంగా పెట్టుకున్న సమైక్య జీవనం. ప్రతి వ్యక్తికీ తన శక్తి యుక్తులను, తన కోరికలు వివేకంతో నెరవేర్చుకోవడానికి గాను ఉపయోగించుకోవలెనని ఆర్ధిస్తుంది. ఒక పనిని చేయడానికి తనకొక శక్తి వుంది. అంటే ఇతరుల దగ్గర కూడ అట్లాంటి శక్తి వుంది అని అతడు పరిగణించాలి. తదనుసారంగా అతడు దేనిని ఆపేక్షిస్తాడో ఇతరులకు దానిని అనుమతిస్తాడు. ఇతరుల నుంచి మనం మన కోసం ఆశించేవి, మన నుంచి ఇతరులు వారి కోసం ఆశించేవి అవుతాయి. వాస్తవమైన హక్కులన్నీ సమాజ కళ్యాణానికి ఆవశ్యకమైన షరతులవుతాయి. ఈ విధంగా ప్రతి వ్యక్తి ఆశించే హక్కులు పాక్షికంగా హేతువుకు కట్టుబడే మానవుడు కావడానికి ప్రతి వ్యక్తికీ ఆవశ్యకాలవుతాయి. పాక్షికంగా సంఘం అతని నుంచి ఆశించిన మేరకు ధర్మాన్ని నిర్వర్తించడానికి ఆవశ్యకాలవుతాయి. ఈ హక్కులు సాంఘీక బాధ్యతలచే నియంత్రితమవుతాయి. బాధ్యతలకు అనుగుణంగా వుంటాయి. వ్యవస్థలో సమాజానికి వెలుపల ఏ హక్కులూ లభించవు. సామాజిక జీవనానికి బయట హక్కులకు విలువ ఉండదు. కాని సంఘం లేకపోతే హక్కులూ ఉండవు. సంఘంలోనే మానవుడు స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తూ ఇతరుల స్వాతంత్ర్యాన్ని గుర్తిస్తాడు. మన హక్కులు మనపట్ల ఇతరుల విధులవుతాయి. వారిహక్కులు వారియెడల మన విధులవుతాయి. హక్కులు విధులు సాంఘీక సంక్షేమానికి షరతులవుతాయి. కర్మచేయని వ్యక్తి కర్మఫలాన్ని అనుభవించలేనట్లు,హక్కులను కూడా అనుభవించలేడు. సమిష్టి శ్రేయస్సు కోసం ఇతరులతో పాటు నేనూ పనిచేస్తున్నాననే సత్యం నుంచే హక్కుల పైన స్వత్వ ప్రతిపాదనం ఉత్పన్నమవుతుంది. సామాన్య హితమనేది మనుష్యుల ఉత్తమ జీవనం.

హక్కులు సంఘంలో ఉద్భవిస్తాయి. మానవుని సాంఘీక స్వభావానికి ఫలమే హక్కులు. సంఘం లేనిదే హక్కులు లేవు. ప్రతి హక్కుకు దాని కనుగుణమయిన బాధ్యత వుంటుంది. నా హక్కు నీ విధి. నీ హక్కు నా విధి. హక్కులు, విధులు విభిన్న దృక్కోణాల్లోంచి చూసిన ఒకే వస్తువు. అవి ఒకే నాణేనికి రెండు వైపులు. అవి పరస్పర సంబద్ధాలు. ఒక దానితో ఒకటి వేరు కావు. విధులు లేని హక్కులు నీడలు లేని మనుష్యులు. హక్కు స్వత్వ ప్రతి పాదన కాదు. స్వత్వ ప్రతిపాదనమనేది స్వభావత:

స్వార్థంతో కూడినది. ఇది ఒక వ్యక్తి లేదా అనేక వ్యక్తుల హితాన్ని ప్రభావితం చేస్తుంది. హక్కు సమిష్టి హితం లక్ష్యంగా ఉన్నది. అది నెరవేర్చవలసిన నైతిక ప్రయోజనం ఉంది. సర్వజన హితానికి అనుగుణంగానే హక్కులుండవలెనని సంఘం భావిస్తుంది. ఇతరుల శ్రేయస్సు దేనివల్ల సిద్ధిస్తుందో, ఏది నైతిక శ్రేయస్సాధనమవుతుందో అట్లాంటి హక్కులనే సంఘం గుర్తిస్తుంది. రాజ్యం హక్కులను సృష్టించదు. సాంఘీకంగా వ్యవస్థితాలైన హక్కులను సమన్వయపరచడం, సంరక్షించడమే సంఘం పని. హక్కులకు పెరిగే ప్రవృత్తి ఉంటుంది. అవి మానవ అవసరాలకు అనుగుణంగా వుంటాయి. మానవ అవసరాలు సర్వదా పెరుగుతూ వుంటాయి. అట్లాగే హక్కులు కూడా.

విధి అంటే బాధ్యత. ఏ విషయంలోనైనా ఒక పనిచేయడానికి గాని, చేయక పోవడానికి గాని బాధ్యత ఉందన్నప్పుడు, అతనికి ఒక విధి ఉన్నట్లుగా భావిస్తాము. సంఘ జీవులుగా ఇది ఇతరులకు మనము చెల్లించవలసినదవుతుంది. మనం కలిసి బ్రతికేటప్పుడు మనతో పాటు ఇతరులను కూడా జీవించనివ్వాలి. దీనిలో కొన్ని చేయదగినవి, కొన్ని చేయకూడనివి ఉంటాయి. జీవించడానికి నాకున్న హక్కులో, నా సహచరులకు సమాన జీవన పరిస్థితులు కల్పించే నా విధి కూడ చేరిఉంటుంది. ఒకరి స్వవిషయంలో హక్కు అయినది, ఇతరుల విషయంలో విధి అవుతుంది. ఒకరి దృక్పథాన్ని బట్టి చూసినపుడు హక్కులైనవి ఇతరుల దృక్కోణాన్ని బట్టి అవే విధులౌతాయి.

పి.ఆర్.టి.యు. సంఘం ఎంతటి పవిత్రమైన లక్ష్యాలను నిర్దేశించుకొని ఆవిర్భవించిందో తెలియజేయడానికి " హక్కులు -విధులు" అనే పదాలకు నైతికంగా, తాత్వికంగా, సామాజికంగా నిర్వచించుకున్న భావనలను మీముందుంచే ప్రయత్నం చేశాను. " హక్కులు -విధులు" లలో విశాల దృక్కోణంతో నిబిడీకృతమై ఉన్న విస్తృత భావనను తెలియజేయడానికి సాహసం చేశాను. సంఘంలో సభ్యత్వం స్వీకరించడం, స్వీకరింపజేయడం, నాయకత్వం వహించడం, ఎన్నికలు జరుపుకోవడం లాంటి ప్రక్రియలను పూర్తి చేసుకోవడం కొరకు మాత్రమే సంఘం కాదు. అత్యంత విశ్వాసంతో సభ్యత్వం స్వీకరించి నా సంఘం నా సంక్షేమానికి పాటుపడుతుందని ఆశిస్తున్న ఉపాధ్యాయుల ఆశలకు అనుగుణంగా సంఘ కార్యక్రమాలు ఒక తంతు కాకుండా ఉపాధ్యాయ శాశ్వత ప్రయోజనాలవైపు కొనసాగించాలి. ముఖ్యంగా మండల స్థాయి కార్యకర్తలపై ఈ గురుతర బాధ్యత ఉంటుంది. ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ వారి అభిప్రాయాలను గౌరవిస్తూ, ఎప్పటికప్పుడు వారి సమస్యలపట్ల, వారు ఆశించిన రీతిలో, సంఘ నియమావలికి లోబడి, సమాజ శ్రేయస్సుకు విఘాతం

కలగకుండా, వృత్తి ధర్మాన్ని నెరవేరుస్తూ సంఘ కార్యక్రమాలు రూపొందించుకొని క్షేత్ర స్థాయిలో అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా సఫలీకృతులవుటకు కృషిచేయాలి. ఆ ప్రయత్నంలో ఆటంకములను అధిగమించడానికి మండలంలోని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల, మండల, జిల్లా, రాష్ట్ర బాధ్యుల సలహాలు స్వీకరించాలి. స్వీకరించిన సలహాలలోని స్వచ్ఛతను వినియోగించుకోవాలి. మస్తిష్కంలో తలపెట్టిన సంకల్పం పవిత్రమైనప్పుడు విజయం తప్పక వరిస్తుంది. ఉత్తమమైన ఉపాధ్యాయ సంఘ ప్రతినిధిగా, అజేయమైన నాయకుడిగా సంఘంలో ఆ సంకల్పం మీ రూపంలో సాక్షాత్కారం అవుతుంది. అదే మీ రూపం అవుతుంది. తత్ఫలితంగా మనవల్ల సంతుష్టులైన సభ్యులు సంఘం పట్ల ఎనలేని అభిమానాన్ని ఏర్పరుచుకొని పి.ఆర్.టి.యు. సంఘ పటిష్ట నిర్మాణానికి కారకులౌతారు. ఇప్పటికీ పి.ఆర్.టి.యు. సంఘం ఆదిలాబాద్ జిల్లాలో తిరుగులేని మేటి సంఘంగా ఉండడానికి అవిరళ కృషిసల్పుతున్న మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, వారి కార్యవర్గ సభ్యులు వారికి సహకరిస్తున్న జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సీనియర్ కార్యకర్తల కృషీ ఫలితమే.రాబోయే కాలంలో సంఘ నిర్మాణానికి ఉపయుక్తమగు వినూత్న కార్యక్రమాలతో ముందుకెళదాం. తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్ జిల్లా అక్షర క్రమంలోనే కాకుండా అన్ని రంగాలలో ముందుంచడానికి బాసర సరస్వతీ మాత సాక్షిగా సహచర ఉపాధ్యాయులందరికి నిస్వార్థ సేవలందిస్తూ అమ్మవారి ఆశీస్సులకు పాత్రులమవుదాం.

## సంఘ నిర్మాణము :

సంఘ నిర్మాణానికి ప్రధాన మూలం సభ్యుల చైతన్యమే. సంఘ విధానం, కార్యక్రమాలు, సమస్యల పరిష్కారానికి సంఘం చేపట్టే పోరాటాలతో పాటు సంఘం పట్ల సభ్యునికి, కార్యకర్తలందరికి సంపూర్ణ చైతన్యం అవసరం. చైతన్యం అనే పదాన్ని రకరకాలుగా నిర్వచించినను ప్రస్తుత సందర్భంలో సంఘ నిర్మాణానికి ఉపయోగపడే సభ్యుని ఆలోచనా పరిధిగా పరిగణలోకి తీసుకోవాలి. ప్రథమంగా సభ్యుడు లేవనెత్తే ప్రతి సమస్య పట్ల కార్యకర్తలు అవగాహన కలిగిఉండాలి. ప్రాథమికంగా సమస్యల పట్ల కార్యకర్తలలో అవగాహన లేకపోవడం తప్పిదమేమీ కాదు. కాని సంఘ బాధ్యతలు చేపట్టిన తర్వాత సమస్యల పట్ల అవగాహన పెంచుకొనుటకు ప్రభుత్వ ఉత్తర్వులను, నిబంధనలను అధ్యయనం చేయాలి. అనుభవం కలిగిన సీనియర్ సంఘనాయకులతో చర్చించాలి. తెలియని విషయాన్ని తెలుసుకోవడానికి చిత్తశుద్ధితో కృషిచేయాలి. సమాచార వ్యవస్థ విపరీతంగా పెరిగిన ఈ రోజుల్లో విషయాలను అందుబాటులోకి

తెచ్చుకోవడం పెద్ద సమస్య కాదు. నిరంతర అధ్యయనంతో సమస్యను వివరించి పరిష్కారం సూచించే స్థాయికి కార్యకర్తలు ఎదగాలి. ఉపాధ్యాయుడు చెప్పే సమస్యను సావధానంగా విని సమస్య స్థాయిని పరిధిని గుర్తించాలి. అనంతరం పరిష్కారానికి అవసరమగు ప్రాతినిధ్యం మొదలుపెట్టాలి. సమస్య మండల స్థాయిలో ఉండి స్పష్టమైన ఉత్తర్వులు ఉంటే వెంటనే పరిష్కరింపజేయాలి. సభ్యుడు లేవనెత్తే ప్రతి సమస్యకు జీవోలు, నియమాలు ఉండకపోవచ్చు. సమస్యకు పరిష్కారం ఇదివరకే జారీ చేసిన జీవోలలో దొరికితే ఆ సమస్య పరిష్కారం మన పరిధిలోనే సాధించాలి. లేని పరిస్థితుల్లో అలాంటి సమస్యకు పరిష్కారం రాష్ట్ర సంఘమే చూపించాలి. అందుకని కొత్తగా ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారాన్ని రాష్ట్ర సంఘం దృష్టికితెచ్చి ప్రభుత్వం ముందు డిమాండ్ పెట్టేలాగ కృషిచేయాలి. సంఘ సభ్యులతో నిరంతర సంబంధాలే సంఘ నిర్మాణాన్ని నిత్యచైతన్యంగా సజీవంగా ఉంచుతుంది. ఇందులకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిలుపునిస్తున్నాను.

జిల్లా, రాష్ట్ర స్థాయి సమస్యలైతే జిల్లా సంఘ అధ్యక్ష / ప్రధాన కార్యదర్శులకు తెలియజేయాలి. సత్వర పరిష్కారానికి ఎప్పటికప్పుడు జిల్లా శాఖతో సంప్రదింపులు చేయాలి. ఉపాధ్యాయుడి సమస్య పరిష్కార క్రమంలో ఏ స్థాయిలోనూ మధ్యవర్తిత్వం, దళారీతనములకు అవకాశం ఇవ్వకూడదు. ఉపాధ్యాయుడికి సమస్య పరిష్కార స్థాయిని ఎప్పటి కప్పుడు తెలియజేస్తూ ఉండాలి.

## ఉద్యోగుల వేతన సవరణ – సమీక్ష:

ఉద్యోగులు వారు చేసిన పనికి ఫలితంగా వేతనాన్ని పొందడం ఒక హక్కుగా ప్రపంచ వ్యాప్తంగా భావించబడుతుంది. అయితే ఈ వేతనం ఏ స్థాయిలో ఉండాలి, ఏ ప్రాతిపదికన నిర్ణయించబడాలనేది వేతన నిర్ణయంలో ప్రధానమైన అంశం. ఉద్యోగి కనీస అవసరాలు అనగా ఆహారము, గుడ్డ, నివాసము ప్రాథమిక అంశాలు కాగా, ఆరోగ్యం మరియు విద్య కూడా ప్రాథమిక అంశాలలో ఇటీవల చేర్చబడింది. దీనికి తోడు ఆధునిక సాంకేతిక మరియు శాస్త్ర అభివృద్ధి ఫలితంగా మనిషి అవసరాల ప్రాతిపదికలో గణనీయమైన మార్పు, అభివృద్ధి జరిగింది. టీ.వి., సెల్ ఫోన్ లేని నిత్య జీవిత గమనాన్ని నేడు ఏస్థాయి ప్రజలలో ఊహించలేము.

మనిషి తాను చేసే ఉద్యోగం వలన ప్రతి రోజు కొంత శారీరక శక్తిని కోల్పోతాడు. మరుసటి రోజు మళ్లీ పనిచేయాలంటే తిరిగి తాను కోల్పోయిన శక్తిని పొందడంతో పాటు తగు మోతాదులో విశ్రాంతి కూడ అవసరం. అందుకని తను కోల్పోయిన శక్తిని తిరిగి పొందడానికి కావలసిన కాలరీలలో ఆహారము తీసుకోవాలి.

అప్పుడు మాత్రమే తిరిగి పూర్తి స్థాయిలో పనిచేయగలడు. కావున మనిషి శరీరానికి కావలసిన కాలరీలను దృష్టిలో పెట్టుకొని ఐక్రాయిడ్ అనే శాస్త్రవేత్త ఒక సగటు మనిషి నిత్యము ఎంత ఆహారము కావాలో ఒక చార్టు తయారు చేశారు. ఈ ప్రామాణిక చార్టు ప్రకారము కనీసము నలుగురు సభ్యులు గల కుటుంబానికి కావాల్సిన ఆహార పదార్థాల ఖర్చు వేతనము ద్వారా ఉద్యోగికి చెల్లించబడాలి. కనీస ఆహార అవసరముతో పాటు దుస్తులు, నివాస వసతి కూడా ఒక ఉద్యోగి ప్రాథమిక అవసరాలు. ఈ వ్యయం కూడ ఉద్యోగి వేతనములో భాగం కావాలి.

నాగరికత, సంస్కృతి జీవన విధానంలో వచ్చిన మార్పుల ఫలితంగా విద్య, వైద్యము పొందడం ప్రాథమిక హక్కులో అంతర్భాగం. ఈ విషయాలను అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలో పేర్కొనడమే కాకుండా పలు సందర్భాలలో భారత సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. అత్యాధునిక శాస్త్ర సాంకేతికాభివృద్ధి ఫలితంగా రవాణా సదుపాయాలు, వ్యక్తిగత సమాచార వ్యవస్థ, దృశ్య శ్రవణ పరికరాల అవసరము మనిషి యొక్క అనివార్యమైన అవసరాలలో చేరినవి. వేతన వ్యవస్థ, పైపరిస్థితులన్నింటిని దృష్టిలో పెట్టుకొని నెలవారి వేతనము నిర్ణయించబడాలి. అప్పుడు మాత్రమే ఆ వేతన వ్యవస్థ శాస్త్రీయంగా వుంటుంది. కాని ఈ నాటికి మన దేశంలో శాస్త్రీయమైన వేతన వ్యవస్థ రాలేదు. ఫలితంగా మార్కెట్ మాయా జాలంలో కొట్టుకొని ఉద్యోగి తనకు వచ్చిన వేతనంతో సంతృప్తి పడుతున్నాడు. కనీస మరియు గరిష్ఠ వేతన నిర్ణాయకంలో కూడ మన దేశములో విపరీతమైన తారతమ్యతలుండటం మన వేతన వ్యవస్థలోని మరో అశాస్త్రీయత. కనీస మరియు గరిష్ఠ వేతనాల వ్యత్యాసము 2.5 నుండి 3 రేట్ల మధ్యలో ఉండటం శాస్త్రీయం. మన దేశంలో ప్రభుత్వ రంగములో కనీస వేతనానికి, గరిష్ఠ వేతనం పదిరెట్లు ఉంటుంది. ఇది అశాస్త్రీయతే కాకుండా రాజ్యాంగ లక్ష్యాలైన సమానత్వ సూత్రానికి పూర్తి విరుద్ధం. అందుకే మనం వేతన వ్యవస్థలో శాస్త్రీయత ఉండాలని డిమాండ్ చేస్తున్నాం. గత 60 సంవత్సరాల నుండి మన వేతన సవరణను పరిశీలిస్తే పలు అశాస్త్రీయతలు కనపడతాయి.

1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత 1961లో మొదటి వేతన సవరణ జరిగింది. ఈ సవరణకు ఏ ప్రాతిపదిక లేదు. ఫలితంగా తెలంగాణ ఉద్యోగులు నష్ట పోయారు. 1956 ముందు హైదరాబాద్ రాష్ట్రంలో పొందిన వేతన ప్రాతిపదికను సరిగా అధ్యయనం చేయకుండా 1961 వేతన సవరణలు జరగటం వలన తెలంగాణ ఉద్యగులు వేతన రక్షణకై ప్రత్యేకంగా పోరాడవలసి వచ్చింది. తరువాత కొన్ని రక్షణలు కల్పించినా అవి కూడ సరిగా లేనందున చాలా మంది ఉద్యోగులు నష్టపోయారు. 1956 కంటే ముందు తెలంగాణలో నియమింపబడిన ఉద్యోగులు వారి వారసులు ఈ నాటికి

వేతన రక్షణ కోసము న్యాయస్థానాల చుట్టూ తిరుగుతున్న సందర్భాలు సజీవంగా వున్నాయి. 1969లో ద్వితీయ వేతన సవరణ జరిగింది. ఈ సవరణలో మొదటిసారిగా ఉపాధ్యాయులకు యితర ఉద్యోగులతో పోల్చినప్పుడు స్వల్ప ఆధిక్యత ఉన్నను ఉపాధ్యాయుల అర్హతలను, వారి పని విధానానికి సరిపడే రీతిలో సవరణ లేదనే చెప్పాలి. ఉదాహరణకు 1969 కంటే ముందు సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులకు మరియు ఎల్.డి.సి.కి ఒకే వేతన స్కేలు, రూ॥ 80-150 ఉండేది. 1969 సవరణలో ఎల్.డి.సి.కి రూ॥ 90-184 స్కేలు ఇవ్వగా సెకండరీ గ్రేడు ఉపాధ్యాయునికి రూ॥96-200, అటు పిమ్మట జరిగిన మూడవ వేతన సవరణ 1974, నాలుగవవేతన సవరణ 1978లో కూడ ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ ఏ శాస్త్రీయ ప్రాతిపదిక లేకుండా జరిగింది.

1970 తరువాత ఉపాధ్యాయుల మధ్యనే ఒక వివక్షను సరిచేయాలని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని కోరినాయి. గ్రేడ్ -2 భాషా పండితులు మరియు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల వేతనాల మధ్య చాలా వ్యత్యాసం ఉండేది. ఈ రెండు రకాల ఉపాధ్యాయులు చదువుకునే కాలము, శిక్షణ పొందే సమయం మరియు బోధించే తరగతులు దాదాపు ఒక్కటే. అందుకని సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులకు, గ్రేడ్ - 2 భాషా పండితులతో సమానంగా స్కేలు ఇవ్వాలనే ఉపాధ్యాయ సంఘాల డిమాండ్‌ను 1969, 1974, 1978 వేతన సవరణ కమీషన్‌లు త్రోసిపుచ్చినవి. 1978 వేతన సవరణ తరువాత ఈ రెండు రకాల ఉపాధ్యాయుల వేతన స్కేల్లు ఒకటే ఉండాలనే ఒత్తిడి సంఘాలపైన కూడ విపరీతంగా పెరిగింది. అందుకని ఎస్.జి.టి.లకు గ్రేడ్ -2 భాషా పండితులతో సమానంగా వేతన స్కేలు యివ్వాలని రాష్ట్రంలో ఉపాధ్యాయ సంఘాలు పోరాటాన్ని తీసుకున్నాయి. అప్పటి వరకు పి.ఆర్.టి.యు. సంఘం రాష్ట్ర ప్రభుత్వంతో ఉపాధ్యాయుల వేతనస్కేళ్ల అంతరాలను సవరించాలని, అన్ని క్యాటగిరీల ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరుతూ వచ్చింది. 1981లో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన శ్రీ భట్టాపురం మోహన్ రెడ్డి ఉపాధ్యాయ స్థితిగతులపై, ఉపాధ్యాయుల సమస్యల తీవ్రతను, ఉపాధ్యాయ ఉద్యమ స్థాయిని లోతుగా అధ్యయనం చేశారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి, వారు ఆశించిన ఫలితాలు రావడానికి ఉమ్మడి ఉపాధ్యాయ ఉద్యమం అవసరమని భావించి 1982లో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (FAPTO) ఏర్పరచి FAPTOకు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి పి.ఆర్.టి.యు. రాష్ట్ర సంఘ అధ్యక్షుడిగా ఉపాధ్యాయ ఉద్యమాన్ని తీవ్రతరం చేయడానికి నడుంబిగించారు. ఉపాధ్యాయులకు గతంలో జరిగిన నష్టాలను పూరిస్తూ, లాభం చేకూర్చేరీతిలో, ఉపాధ్యాయులకు మెరుగైనరీతిలో వేతన సవరణలుండాలని ఒక దృఢసంకల్పంతో FAPTOకు నాయకత్వం వహించి 1982లో ఉపాధ్యాయ

సంఘాల ఐక్య వేదిక FAPTO ( Federation of Andhra Pradesh Teachers Organisation) ద్వారా నిరవధిక సమ్మెను ప్రకటించడం జరిగింది. (అందుకే శ్రీ భట్టాపురం మోహన్ రెడ్డి ఉపాధ్యాయ ఉద్యమ జాతిపిత- ఐదు వేతన సవరణలకు నాయకత్వంవహించిన ఏకైక సంఘనేత) దాని ఫలితంగా చాలా రకాలుగా (25 నుండి 30 వరకు) వున్న ఉపాధ్యాయుల వేతన స్కేళ్లను రీగ్రూపు చేయడానికి ప్రభుత్వం అంగీకరించింది. కేవలం అంగీకారంతో కాకుండా ఉత్తర్వులు జారీచేస్తేనే సమ్మె యోచన విరమిస్తామని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి స్పష్టం చేసినవి.సమ్మె ప్రారంభమైంది. సమ్మె తీవ్రతను గమనించిన ప్రభుత్వం సమ్మె ప్రారంభమైన మొదటిరోజే ఉపాధ్యాయుల స్కేళ్ళను రీగ్రూపు చేస్తూ ఉత్తర్వు సంఖ్య 1000(ఎస్) తేది. 17-12-1982 నాడు జారీచేసింది. దీని ఫలితంగా ఉపాధ్యాయులు దాదాపు 25 నుండి 30 క్యాటగిరీలుగా వున్నవాళ్లు కేవలం పేస్కేల్ల కోసం మూడవ క్యాటగిరీలుగా విభజింపబడినారు. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మొదటి కేటగిరి, స్కూల్ అసిస్టెంట్, తత్సమాన వారంతా రెండవ కేటగిరీ, సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులు, మిగతా వారంతా 3వ కేటగిరీ ఇలా కేవలం 3రకాల వేతన స్కేళ్లను ఇవ్వడం ద్వారా సమస్యకు పరిష్కారం దొరికింది. ఈ రీగ్రూప్డ్ వేతన స్కేళ్లు 1978 పి.ఆర్.సి.లో అంతర్భాగమే.

1978 వేతన స్కేళ్ల వరకు సరియగు రీతిన వెయిటేజి ఉండేది కాదు. ఫిట్‌మెంట్ అనేది అసలే లేదు. అందుకని ప్రతి వేతన సవరణలో సర్వీసు వెయిటేజి ఫిట్‌మెంట్ ఉండాలని మరియు దీర్ఘకాలికంగా పదోన్నతులు లేకుండా ఉండే పరిస్థితిని అధిగమించడానికి అప్రయత్న పదోన్నతి ఉండాలని 1978 తరువాత ఉపాధ్యాయ మరియు ఉద్యోగ సంఘాలు తమ వాదనను పి.ఆర్.సి. ముందు బలంగా వినిపించినవి. ఫలితంగా 1981లో వేతన సవరణతో నిమిత్తం లేకుండా అప్రయత్న పదోన్నతి పథకాన్ని సాధించాం. అటు పిమ్మట సవరణలో కూడా అనగా 1986, 1992,1998, 2005,2010 వేతన స్కేళ్లలో ఫిట్‌మెంట్ విషయంలో కొంతమేర పురోగతి అనిపించినా వేతన సవరణ సిఫార్సులు గాని, వేతన స్కేళ్లు కాని మరింత పురోగతిని సాధించాల్సిన అవసరముంది.

ప్రస్తుత 10వ వేతన సవరణ సంఘ సిఫారసులు ఉద్యోగుల వాస్తవ అంశాలను ప్రతిబింబించడం లేదు సరికదా, కనీసం ఏరకమైన శాస్త్రీయ ప్రాతిపదిక తీసుకోలేదని స్పష్టమౌతుంది. ధరల పెరుగుదల సూచి, కనీస అవసరాల ప్రాతిపదికన మరియు మార్కెట్ వ్యవస్థ తీరుతెన్నులు, సాంకేతిక సామాగ్రి అవసరాల ప్రాతిపదికన శాస్త్రీయమైన వేతన సవరణ కావాలంటే 69% ఫిట్‌మెంటుతో పాటు సర్వీసు వెయిటేజి,

ఇంటి అద్దె పెంపు, ప్రతి 5సం॥ల వ్యత్యాసంతో క్యాడర్ సర్వీసుతో సంబంధం లేకుండా అప్రయత్న పదోన్నతి స్కేలు మొదలగునవి ఇవ్వాలనే మన కోరికలు పూర్తిగా న్యాయసమ్మతమైనవి మరియు శాస్త్రీయమైనవి. వీటితో పాటు గ్రాట్యుటి 16 లక్షలకు పెంపుదలతో పాటు, విశ్రాంత ఉద్యోగులకు సరైన రీతిన వైద్య విధానాన్ని సులభతరం చేయుట, రవాణా చార్జీలు చెల్లించుట మొదలగునవి ప్రధాన అవసరాలుగా తీసుకొని వేతన సవరణ జరగాలన్నది మనముందున్న లక్ష్యం. దీనిని సాధించడానికి ఏ పోరాటానికైనా , ఎటువంటి త్యాగాలకైనా ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేయనైనది. కరువు భత్యం పెంపుదలకు ప్రాతిపదికగా తీసుకొనే ధరల పెరుగుదల సూచి లోపభూయిష్టమైనది. ఈ సూచిని శాస్త్రీయంగా మార్పుచేయాలి.

10వ వేతన సవరణ సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుండి గత వేతన సవరణ 2008లో జరిగిన లోపాలను ఎప్పటికప్పుడు అధ్యయనంచేస్తూ, రాష్ట్రంలో పలు సమావేశాలలో కార్యకర్తలు, ఉపాధ్యాయులు ప్రకటిస్తున్న వారి మనోభావాలను పరిగణలోకి తీసుకొని ప్రస్తుత వేతనసవరణ (2013) లో ఉపాధ్యాయులకు ఏమాత్రం నష్టం వాటిల్ల కూడదని నిశితంగా సూక్ష్మ అధ్యయనం చేస్తూ, వేతన సవరణలు చేయవలసిన మార్పులను ప్రస్తుత రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ పి. వెంకట్‌రెడ్డిగారి నాయకత్వంలో అనునిత్యం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తున్నారు. వేతన సవరణ నివేదికను ప్రకటించిన తర్వాత పి.ఆర్.టి.యు. సంఘ ప్రతిపాదనలను బలంగా వినిపించి, ప్రభుత్వాన్ని మెప్పించి ఒప్పించేందుకు సోదర ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో ఎప్పటి కప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ, ఆశించిన ఫలితం రానట్లైతే బలమైన ఉద్యమాన్ని చేపట్టేందుకు అడుగులు వేస్తున్నారు. పి.ఆర్.టి.యు. సంఘ వాణిని వినిపించేందుకు ఉపాధ్యాయులచే శాసనమండలికి పంపబడిన గౌరవ శాసనమండలి సభ్యులు శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, శ్రీ పూల రవీందర్ గార్లు వారివారి స్థాయిలలో సంఘవాణిని ప్రభుత్వానికి విస్పష్టంగా వినిపిస్తున్నారు. ఉపాధ్యాయులకు ఉపయుక్తమగు పి.ఆర్.టి.యు. సంఘ ప్రతిపాదిత వేతన స్కేళ్లను, వాటితో ముడిపడిన అంశాలను రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పించేందుకు తీవ్ర కృషి సల్పుతున్నారు. ఈ కార్యక్రమాలన్నింటిని క్రోఢీకరిస్తూ రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సరోత్తం రెడ్డి గారు సంఘాన్ని ముందుకు నడుపడానికి రాష్ట్ర సంఘ అధ్యక్షులకు కుడిభుజంగా ఉంటూ జిల్లాసంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సంఘ కార్యక్రమాలవైపు సమాయత్తం చేస్తూ అనుక్షణం అప్రమత్తంగా ముందుకు సాగుతున్నారు.

## మండల కార్యవర్గ సమావేశాలు – నిర్వహణ :

సంఘ నియమావళి ప్రకారం మండల/జిల్లా శాఖలు ప్రతి (4) నెలల కొకసారి వారి వారి శాఖలకు కార్యవర్గ సమావేశాలు నిర్వహించాలి. అందులకు గాను జిల్లా కార్యవర్గ సమావేశము కంటే ముందు జిల్లాలోని అన్ని మండల/పట్టణ శాఖలు కార్యవర్గ సమావేశములు నిర్వహించుకోవాలి. పదవీ విరమణ / సన్మాన సమావేశాలు కాకుండా ప్రత్యేకంగా మండల శాఖలు ప్రతి మూడు నెలలకొకసారి మండల కార్యవర్గ సమావేశాన్ని ఏర్పరచాలి. మండల, జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తమ అభిప్రాయాలను తెలియజేసే అవకాశం కల్పించాలి. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని తీర్మాణాలుగా రూపొందించి జిల్లా శాఖకు ఒక ప్రతిని అందజేయాలి. ప్రాథమిక స్థాయిలో ప్రతి ఉపాధ్యాయుడి ఆకాంక్షను జిల్లా కార్యవర్గంలో చర్చించి రాష్ట్ర సంఘానికి తెలియజేయవచ్చు. తత్ఫలితంగా క్షేత్రస్థాయి నుండి ఉపాధ్యాయునికి కార్యకర్తలకు అవినాభావ సంబంధం ఏర్పడుతుంది. సంఘం బలపడుతుంది. మండల స్థాయి కార్యకర్తలు, చేస్తున్న ప్రాతినిధ్యాలను ఉపాధ్యాయులకు తెలియజేయాలి.

## పంచాయితీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక

రాష్ట్ర సంఘం చేపట్టే కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వంతో చేస్తున్న ప్రాతినిధ్యాలు, ప్రభుత్వం నుండి ఎప్పటికప్పుడు వెలువరిస్తున్న జీవోలు, ఉత్తర్వులు మరియు వాటిపై విశ్లేషణలను ప్రతిబింబం చేయడానికి మన రాష్ట్ర సంఘం పంచాయితీరాజ్ ఉపాధ్యాయ పేరుతో మన అధికార మాస పత్రికను వెలువరిస్తుంది. ప్రతి కార్యకర్త మాస పత్రిక జీవిత చందాదారుడిగా ఉండాలి. మండలంలోని ప్రతి ఉపాధ్యాయున్ని మాస పత్రిక జీవిత చందాదారులుగా చేర్పించాలి. పంచాయితీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక జీవిత చందారూ॥ 1000/-. మండల/జిల్లా/రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఒక ప్రత్యేక ఉద్యమంగా కార్యక్రమాన్ని రూపొందించుకొని ఉపాధ్యాయులను మాస పత్రికకు జీవిత చందా దారులుగా చేర్పించుటకు కృషిచేయాల్సిందిగా విజ్ఞప్తి చేయుచున్నాను. జిల్లాలో 100% పత్రికా చందాదారులను చేర్పించిన మందమర్రి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ డి. అరవింద్, శ్రీ ఎమ్. వెంకటేశ్వర్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ టి. ఇన్నారెడ్డి, మండల కార్యవర్గాన్ని, జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులను అభినందిస్తున్నాను.

## సభ్యత్వ నమోదు

ఉపాధ్యాయుడు పి.ఆర్.టి.యు. సభ్యత్వం స్వీకరించడమంటే తన సర్వీసుపరమైన సమస్యల పరిష్కారానికి అధికారం పొందడమని అర్థం. సంఘం

ఉపాధ్యాయుడికి సభ్యత్వం ఇవ్వడము అంటే ఉపాధ్యాయుడు సగౌరవంగా సమాజంలో జీవించుటకు సముచిత స్థానం కల్పించి వారి సంక్షేమానికి కట్టుబడిఉందని అర్థం. సభ్యత్వం పొందిన ఉపాధ్యాయుడి తార్కికమైన, న్యాయసమ్మతమైన, సమాజహితమైన అభిప్రాయానికి పి.ఆర్.టి.యు. అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తుందని అర్థం. అందుకే పి.ఆర్.టి.యు.లో సభ్యత్వమే ఒక వరం.

2015 సం॥నకు సభ్యత్వం పుస్తకములు అన్ని మండలాలకు అందజేయుటకు సిద్ధముగా ఉన్నవి. నమోదు ప్రక్రియను పూర్తిచేసి జిల్లా / రాష్ట్ర వాటాల రుసుమును పి.ఆర్.టి.యు. జిల్లా శాఖకు బ్యాంకు ఖాతా నెం. **7042047202** దక్కన్ గ్రామీణ బ్యాంక్, ఆదిలాబాద్ శాఖలో నేరుగా కాని, ఆన్‌లైన్‌లోకాని చెల్లించి అట్టి రసీదును జిల్లా సంఘ అధ్యక్షులు / ప్రధాన కార్యదర్శి గారికి అందచేసి సహకరించగలరు. ఎట్టి పరిస్థితుల్లో నగదు రూపంలో ఆర్థిక లావాదేవీలు జరపకూడదని విజ్ఞప్తి చేయుచున్నాను. మండలంలో మరియు ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న అందరు ఉపాధ్యాయుల (పి.ఆర్.టి.యు. సభ్యులతో పాటు ఇతరులను కూడా) వివరాలను జిల్లా శాఖకు అందజేయాలి.

Sl. No. **T**eacher's Name **D**esgn. **W**orking Place **U**nion Name **R**eceipt No. **C**ell No.

## డివిజన్‌స్థాయి కార్యకర్తల శిక్షణా తరగతులు :

క్షేత్ర స్థాయిలో ఉపాధ్యాయుల, మండల, జిల్లా మరియు రాష్ట్ర బాధ్యుల అభిప్రాయాలను తెలుసుకొని సంఘ పటిష్టతకు, భవిష్యత్ కార్యాచరణ రూపొందించుటకు గాను రాష్ట్రం సంఘం చేసిన నిర్ణయం మేరకు మొదటి దశలో ఆదిలాబాద్ మరియు నిర్మల్ డివిజన్ల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఉదయం ఆదిలాబాద్ డివిజన్‌స్థాయి సమావేశం పి.ఆర్.టి.యు భవన్ ఆదిలాబాద్ నందు, అదే రోజు మధ్యాహ్నం నిర్మల్ డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశం పి.ఆర్.టి.యు. భవన్ నిర్మల్ నందు నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయులు మరియు కార్యకర్తలు భారీ స్థాయిలో హాజరైనారు. ఈ రెండు సమావేశాలకు గౌరవ శాసన మండలి సభ్యులు శ్రీ కాటేపెల్లి జనార్ధన్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై సంఘ పటిష్టతకు చేయవలసిన కృషి, చేపట్టాల్సిన కార్యక్రమాలను కార్యకర్తలకు సూచించారు.

రాష్ట్ర సంఘం నిర్ణయించిన తేదీలలో నిర్వహించవల్సిన ఆసిఫాబాద్ మరియు మంచిర్యాల డివిజన్‌ల స్థాయి కార్యకర్తల సమావేశం సాంకేతిక కారణాల వల్ల వాయిదా పడినందున తేది. 25.12.2014న ఈ రెండు డివిజన్స్ స్థాయి కార్యకర్తల సమావేశం

టి.ఎన్.జి.వో. భవన్ మంచిర్యాలలో నిర్వహించడం జరిగింది. భారీ సంఖ్యలో కార్యకర్తలు, బాధ్యులు హాజరైనారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ పి. వెంకట్ రెడ్డి, శ్రీ పి. సరోత్తం రెడ్డి, శాసనమండలి సభ్యులు శ్రీ కె. జనార్ధన్ రెడ్డి, శ్రీ పూల రవీందర్, మాజీ శాసనమండలి సభ్యులు మరియు ఏ.ఐ.టి.ఓ. చైర్మన్ శ్రీ బి. మోహన్ రెడ్డి, పత్రికా ప్రధాన సంపాదకులు శ్రీ నరహరి లక్ష్మారెడ్డి గార్లు ముఖ్య అతిథులుగా హాజరుకాగా నల్గొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ కె. నర్సింహా రెడ్డి, శ్రీ బిక్షంగౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ జగన్ మోహన్ రెడ్డి మరియు శ్రీ శ్రీనివాస్ (నల్గొండ) గారలు సమావేశానికి అతిథులుగా హాజరైనారు. రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, శాసన మండలి సభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు, హాజరైన కార్యకర్తలకు, ఉపాధ్యాయులకు సంఘ పటిష్టతకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్ధేశం చేశారు.

## పి.ఆర్.టి.యు. టి.ఎస్. ఆదిలాబాద్ జిల్లా కాలసూచిక విడుదల

తేది. 25.12.2014న టి.ఎన్.జి.వో. సంఘ భవనం మంచిర్యాలలో జరిగిన మంచిర్యాల మరియు ఆసిఫాబాద్ డివిజన్ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన గౌ॥ శ్రీ అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి – న్యాయ, గృహనిర్మాణ మరియు దేవాదాయ శాఖా మాత్యులు, గౌ॥శ్రీ జోగు రామన్న – అటవీ మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖా మాత్యులు, గౌ॥ శ్రీ నల్లా ఓదేలు – తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి గార్ల చేతుల మీదుగా పి.ఆర్.టి.యు.టి.ఎస్. ఆదిలాబాద్ జిల్లా కాలసూచిక విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గౌ॥ శాసన సభ్యులు శ్రీ నడిపెల్లి దివాకర్ రావు – మంచిర్యాల, శ్రీ దుర్గం చిన్నయ్య – బెల్లంపల్లి, శ్రీ జి. విఠల్ రెడ్డి–ముథోల్ గార్లతో పాటు రాష్ట్ర సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, శాసనమండలి సభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు తదితరులు హాజరైనారు.

## అభినందనలు :

రాష్ట్ర సంఘ నిర్ణయం మేరకు నవంబర్ 2014 పంచాయితీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక ప్రచురణకు మరియు జిల్లా కాలసూచిక ప్రచురణకు జిల్లా సంఘం కోరగానే సహకరించిన వివిధ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, వారి కార్యవర్గ సభ్యులు, జిల్లా, రాష్ట్ర బాధ్యులు సదా అభినందనీయులు.

## పర్యటనలు :

మండలశాఖల ఆహ్వానం మేరకు ఆయా మండలాలు నిర్వహించే

కార్యక్రమాలకు, సమావేశాలకు హాజరగుచున్నాం. రాష్ట్ర సంఘం నిర్వహించే సమావేశాలకు హాజరగుచున్నాము.

## సమస్యలు – పరిష్కారములు:

ఐకమత్యమే మన మతం ఏకాభిప్రాయమే మన అభిమతంగా జిల్లా అధ్యక్షులు శ్రీ దారట్ల జీవన్ గారి నాయకత్వంలో అధికారులతో, అనధికారులతో ఉపాధ్యాయుల సమస్యలపై ఎప్పటి కప్పుడు ప్రాతినిధ్యం చేయబడుచున్నవి. సత్వర పరిష్కారమునకు కృషిచేయుచున్నాం. మండల శాఖల నుండి గాని, జిల్లా, రాష్ట్ర బాధ్యుల నుండి గాని సమస్యలు దృష్టికి వచ్చినప్పుడు వెంటనే స్పందించి ఏ స్థాయి సమస్యనైనా పరిష్కరించడం జరుగుతుంది. అట్టి సమాచారమును వెంటనే బాధ్యులకు చరవాణి ద్వారా తెలియజేయబడుచున్నది.

## పదవ తరగతి పరీక్షల నిర్వహణ సందర్భంగా సస్పెండైన ఉపాధ్యాయుల సస్పెన్షన్ కాలాన్ని ఆన్‌డ్యూటీగా పరిగణించాలి:

మార్చి 2014 పదవ తరగతి పరీక్షల నిర్వహణ సందర్భంగా అసంబద్ధమైన కారణాలతో ఉపాధ్యాయులను విధుల నుండి సస్పెండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాలు ఇచ్చిన పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన బహిష్కరణ పిలుపు ఫలితంగా 29మంది ఉపాధ్యాయులలో 17మందిపై సస్పెన్షన్ ఎత్తివేశారు. 12మంది ఉపాధ్యాయులను సస్పెన్షన్‌లో నే కొనసాగించబడటం, పి.ఆర్.టి.యు. నిరంతర పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ జోగురామన్న గారి సహకారంతో, కలెక్టర్‌గారి అదేశాల మేరకు జిల్లా విద్యాధికారి గారు ఆ 12 మంది ఉపాధ్యాయులను విధుల్లోకి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 29మంది ఉపాధ్యాయులు ఒకే నేరారోపణ క్రింద సస్పెన్షన్‌కు గురయ్యారు. ఉపాధ్యాయుల సస్పెన్షన్ ఉత్తర్వులలో పొందుపరిచిన కారణాలు నాలుగు.

1) Not removed the forbidden material from the exam writing candidate in his room. (ఇది అసత్యం ఎందుకనగా ఒకే ఒక విద్యార్థి పట్టుబడినాడు)

2) Failed to keep the candidate silence. (ఇది కల్పితం ఎందుకనగా పరీక్ష గదిలో ఉన్న విద్యార్థులందరిపై మాల్‌ప్రాక్టీస్ నమోదుచేయవలెను)

3) Failed to control the copying in the room. (ఇది అవగాహన లోపం ఎందుకనగా పరీక్ష గదిలో ఉన్న విద్యార్థులందరిని డిబార్ చేయవలసి ఉన్నది)

4) No control over the exam writing candidate in the room. ( పై మూడింటి సారాంశమిదే)

(ఉపాధ్యాయులపై సస్పెన్షన్ వేటువేసి అధికారుల పనితీరును ప్రజల్లో ప్రచారం చేసుకోవాలనే పైశాచిక ప్రగాఢ ఆకాంక్ష మాత్రమే)

అందులకు ఆధారం 1) Report of Flying Squad ( ఫ్లైయింగ్ స్క్వాడ్ నివేదిక), 2) Report of State Observers (రాష్ట్ర పరిశీలకుల నివేదిక). జిల్లాలోని వివిధ పరీక్ష కేంద్రాలలో పై అధికారులు సందర్శించిన సందర్భంగా అన్ని కేంద్రాలలో నాలుగు ఒకే రకమైన తప్పులు దొర్లినట్లు జిల్లా విద్యాశాఖ పేర్కొనడం హాస్యాస్పదమేకాదు, అనుమానాస్పదం కూడా.

అసలు రాష్ట్ర పరిశీలకులు పరీక్షా కేంద్రాన్ని సందర్శించకున్నను, సందర్శించి నట్లుగా సస్పెన్షన్‌కు ఆధారాలు చూపడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం. ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ ఆర్.బి.హెచ్.వి. మంచిర్యాల పరీక్షా కేంద్రాన్ని రాత్రి (9.30 PM) సందర్శించినట్లు రికార్డుల్లో చూపించినారు. ఉదయం 9.30కి పరీక్షలు ప్రారంభం కావలసి ఉన్నవి. ప్రశ్నాపత్రములు 9.30కి ఇన్విజిలేటర్‌కు అందించబడతాయి. విచక్షణా రాహిత్యంగా ఇంత దారుణానికి ఒడిగట్టి ఫ్లైయింగ్ స్క్వాడ్ నివేదిక సమర్పించగా అప్పటి జిల్లా పరిపాలనాధికారి ఆదేశముల మేరకు మన అధికారులు సస్పెండ్ చేశారు. విద్యాశాఖ నిస్సహాయ స్థితి, ఫ్లైయింగ్ స్క్వాడ్ల తప్పుడు నివేదికలు ఉపాధ్యాయుల పాలిట శాపాలయ్యాయి. అందుకే సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ, సస్పెన్షన్ కాలాన్ని ఆన్‌డ్యూటీగా పరిగణించమని పి.ఆర్.టి.యు. జిల్లా శాఖ విజ్ఞప్తి చేస్తుంది. ఎందుకంటే

1) అన్ని కేంద్రాలలో ఒకే రకమైన కారణాలు చూపించడం కల్పితం.

2) రాష్ట్ర పరిశీలకులు సందర్శించకున్నను వారి నివేదికను ఆధారముగా చూపటం అసత్యం, అసంబద్ధం.

3) ఒకే నేరారోపణ క్రింద సస్పెన్షన్‌కు గురైన ఉపాధ్యాయుల్లో కొందరిని నాలుగు రోజులకే విధుల్లోకి అనుమతించడం, మరి కొందరిని దాదాపు 4నెలల పాటు సస్పెన్షన్‌లో కొనసాగించడం.

ఈ దుస్సంఘటనను జిల్లా కలెక్టర్ గారికి, జిల్లా విద్యాధికారి గారికి, పి.ఆర్.టి.యు. జిల్లా శాఖ పక్షాన విస్పష్టంగా వివరించితిమి. జిల్లా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో చర్చించి సానుకూల ఆమోదం పొందినప్పటికి ఆశించిన ఫలితం రానందున ప్రస్తుత మన రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారికి, శ్రీ జోగు రామన్న గారికి తేది.20.01.2015న జిల్లా అధ్యక్షులు శ్రీ దారట్ల జీవన్ గారి నాయకత్వంలో నివేదించగా సస్పెన్షన్ కాలాన్ని ఆన్‌డ్యూటీగా పరిగణిస్తూ ఉత్తర్వులు జారీచేసే రీతిలో జిల్లా విద్యాధికారి గారిని ఆదేశించాల్సిందిగా కలెక్టర్ గారికి తెలియచేశారు. ఫలితం సానుకూలంగా రానట్లైతే మార్చి 2015లో జరగబోయే పదవతరగతి పరీక్షల

నిర్వహణను బహిష్కరించుటకు జిల్లా శాఖ పక్షాన తీర్మాణం ప్రవేశపెడుతున్నాను. చర్చించి ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

## పరిష్కరించుకోవాల్సిన సమస్యలు – తీర్మానాలు :

1. కె.జి. నుండి పి.జి. వరకు ఆంగ్లమాధ్యమంలో ఉచిత విద్యను ప్రస్తుతమున్న సక్సెస్ పాఠశాలల్లో 2015-16 విద్యా సంవత్సరం నుండి ప్రవేశపెట్టుటకు ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలి.

2. పంచాయితీ రాజ్ ఉపాధ్యాయులకు అర్ధవేతన సెలవులను నగదుగా మార్చుకునే అవకాశమును పునరుద్ధరించాలి.

3. పదవ వేతన సవరణ ఉత్తర్వులను జూలై 2013 నుండి వెంటనే అమలుచేయాలి.

4. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలి.

5. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో భాషా పండితులు / వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను ఉన్నతీకరించాలి.

6. అశిక్షుతులైన గిరిజన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి.

## ప్రత్యేక కృతజ్ఞతలు

గౌరవ శాసన సభ్యుడిగా పి.ఆర్.టి.యు. సంఘానికి ఎల్లవేళలా సహకరిస్తూ, తెలంగాణ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత,పదవ తరగతి పరీక్షల నిర్వహణలో సస్పెన్షన్‌కు గురైన 12 మంది ఉపాధ్యాయులను విధుల్లోకి తీసుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చి, సంఘానికి సహకరిస్తున్న గౌ।। మంత్రి వర్యులు శ్రీ జోగురామన్నగారికి, జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఇటు ఉపాధ్యాయులకు, అటు పి.ఆర్.టి.యు. సంఘానికి సహృదయంతో సహకరించి, పార్లమెంట్ సభ్యులుగా ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులుగా సంఘం పట్ల అభిమానం కనబరుస్తూ సహాయ,సహకారాలు అందిస్తున్న గౌ।। మంత్రివర్యులు శ్రీఅల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిగారికి, చెన్నూర్ శాసన సభ్యులుగా మరియు తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధిగా మనకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహకారాలు అందిస్తున్న గౌ।। శ్రీ నల్లాల ఓదేలు గారికి, నూతనంగా ఎన్నికై మన సమస్యలపట్ల సానుకూలంగా స్పందిస్తున్న జిల్లా పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి వల్లకొండ శోభారాణి గారికి, శాసన సభ్యురాలిగా నూతనంగా ఎన్నికైనప్పటికి పి.ఆర్.టి.యు. పట్ల ఆదరాభిమానాలు కనబరుస్తూ సహకరిస్తున్న పార్లమెంటరీ కార్యదర్శి శ్రీమతి కోవ లక్ష్మి గారికి, గౌ।। పార్లమెంటు సభ్యులు శ్రీ గెడం నగేష్ - ఆదిలాబాద్ గారికి, మరియు శ్రీ బాల్కసుమన్- పెద్దపల్లి గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు.

పి.ఆర్.టి.యు. సంఘ సభ్యులను తమ సోదరసమానులుగా ఆదరిస్తూ అభిమానంతో సహకరిస్తున్న గౌ॥ శాసన సభ్యులు శ్రీ కోనేరు కోనప్ప -సిర్పూర్ (టి), శ్రీ దుర్గం చిన్నయ్య -బెల్లంపల్లి, శ్రీ నడిపెల్లి దివాకర్ రావు - మంచిర్యాల, శ్రీమతి రేఖాశ్యాం నాయక్ - ఖానాపూర్, శ్రీ రాథోడ్ బాపూ రావ్ - బోథ్ మరియు శ్రీ జి. విఠల్ రెడ్డి - ముథోల్ గార్లకు కృతజ్ఞతలు.

సమస్యల పరిష్కారంకోసం సహకరిస్తూ, సంఘాన్ని నడిపించడంలో సలహాలు, సూచనలు అందచేస్తూ ముందుకు నడిపిస్తున్న రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ పి. వెంకట రెడ్డి గారికి, రాష్ట్ర సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ పి. సరోత్తమ్ రెడ్డి గారికి, సమస్యల పరిష్కారంలో మనోస్థైర్యం అందజేస్తున్న పెద్దలు శాసనమండలి సభ్యులు శ్రీ కె. జనార్ధన్ రెడ్డి గారికి, శ్రీ పూల రవీందర్ గారికి, ఏ.ఐ.టి.ఓ. ఛైర్మన్ శ్రీ బి. మోహన్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

ఉపాధ్యాయ ఉద్యోగ, కార్మికులను తన క్రింద పనిచేసే ఉద్యోగులుగా కాకుండా, తన కుటుంబ సభ్యులుగా, తోబుట్టువులుగా ఆదరిస్తూ పి.ఆర్.టి.యు. సంఘ ప్రాతినిధ్యాలకు ఎప్పటికప్పుడు సానుకూలంగా స్పందిస్తూ, ఆదర్శ పాలనకు ప్రతి రూపమైన మన గౌ॥ జిల్లా కలెక్టర్ డా॥ జగన్మోహన్ - ఆదిలాబాద్ గారికి మరియు వారి సిబ్బందికి, జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ తరుణ్‌జోషి - ఆదిలాబాద్ గారికి మరియు వారి సిబ్బందికి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీమతి అనితా గ్రేస్ గారికి వారి సిబ్బందికి, జిల్లా విద్యాధికారి శ్రీ కె. సత్యనారాయణ రెడ్డి గారికి వారి సిబ్బందికి, జిల్లా ఖజానా ఉపసంచాలకులు వారి సిబ్బందికి, ఉపాధ్యాయుల వైద్య బిల్లుల మంజూరీకి సహకరిస్తున్న రిమ్స్ డైరెక్టర్ గారికి వారి సిబ్బందికి, పి.ఆర్.టి.యు. సంఘ ప్రతినిధులు అవసర నిమిత్తం సంప్రదించినప్పుడు సాదరంగా సహకరిస్తున్న ఆసిఫాబాద్ సబ్ కలెక్టర్ గారికి, ఏ.ఎస్.పి.లకు, అన్ని డివిజన్ల ఆర్.డి.ఓ.లకు, డి.ఎస్.పి.లకు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పి.ఆర్.టి.యు. ప్రాతినిధ్యాలకు స్పందించి సహకరిస్తున్న సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి గారికి వారి సిబ్బందికి, జిల్లాలోని మండల పరిషత్ అధ్యక్షులకు, జిల్లా ప్రాదేశిక సభ్యులకు, తహసిల్దార్‌లకు, మండల అభివృద్ధి అధికారులకు, మండల శాఖలకు సహకరిస్తున్న మండల విద్యాధికారులకు,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు హృదయపూర్వక కృతజ్ఞతలు.

## కృతజ్ఞతలు

ఆదిలాబాద్ జిల్లాలో పి.ఆర్.టి.యు.ను అగ్రగామిగా ఉంచుటకు అహర్నిషలు కృషిచేస్తూ తోడ్పాటునందిస్తున్న జిల్లా అధ్యక్షులు శ్రీ దారట్ల జీవన్ గారికి, జిల్లా సంఘ నిర్వహణలో ప్రత్యక్షంగా సహకరిస్తూ సంఘ పటిష్టతకు అవిశ్రాంతంగా కృషిచేస్తున్న మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు, వారి కార్యవర్గ సభ్యులకు, జిల్లా, రాష్ట్ర సంఘ బాధ్యులకు, సీనియర్ కార్యకర్తలకు ఉపాధ్యాయులకు, సంఘ హితోభిలాషులకు మన:పూర్వక కృతజ్ఞతలు.

జిల్లా శాఖ కోరగానే కార్యవర్గ సమావేశ నిర్వహణకు ఆతిథ్యం కల్పించి సహకరించిన ముథోల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ టక్కరి రమేష్ మరియు శ్రీ కానం రాజేశ్వర్లకు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కె. గంగాధర్, శ్రీ డి. సుదర్శన్, శ్రీ పి. మోహన్ రెడ్డి, శ్రీ ఎం.డి. ముఖీమ్, రాష్ట్ర కార్యదర్శి శ్రీ మల్లిఖార్జున్ రావు, రాష్ట్ర కౌన్సిలర్ శ్రీ నల్ల మల్లన్న, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ మల్లారెడ్డి, శ్రీ శివారెడ్డి, జిల్లా కార్యదర్శులు శ్రీ బి.గంగారావు, శ్రీ కె.వి.రాజశేఖర్‌రెడ్డి, శ్రీ రిజ్వాన్‌షేక్, శ్రీమతి శైలశ్రీదేవి, జిల్లా కౌన్సిలర్లు శ్రీఎన్.రామాగౌడ్, శ్రీ ఎన్. ధనుంజయ్‌రెడ్డి, శ్రీగంగాకిషన్, శ్రీపి.రమేష్, శ్రీసయ్యద్ వాజీద్, శ్రీ ఎస్.శ్రీనివాస్, మండల విద్యాధికారి శ్రీ విశ్వనాథ్ కదం, శ్రీ వి. దేవదాసు రావు - గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జి.ప.సె.పా. (బాలికల) బాసర, శ్రీ శ్రీరాములు - ప్ర.ఉ., జి.ప.సె.పా. కిర్గుల్, మండల కార్యవర్గ సభ్యులు శ్రీజావేద్ అహమ్మద్- అసోసియేట్ అధ్యక్షులు, శ్రీ కె. పోతన్న-ఉపాధ్యక్షులు, శ్రీమతి సి.హెచ్. రమాదేవి -మహిళాఉపాధ్యక్షురాలు, శ్రీఎం.సాయిలు-కార్యదర్శి, శ్రీమతి టి. సుజాత - మహిళాకార్యదర్శి, శ్రీజి. లక్ష్మణ్ -ప్రచురణ కార్యదర్శి గార్లకు హృదయ పూర్వక ధన్యవాదములు.

## ముగింపు:

జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శిగా జిల్లా శాఖ చేపట్టిన కార్యక్రమాలను, ప్రాతినిధ్యాలను నివేదిక రూపంలో మీ ముందుంచుచున్నాను. సంఘ పురోభివృద్ధికి నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు అందజేసి భవిష్యత్ ప్రణాళికకు బంగారు బాట వేయగలరని ఆశిస్తూ.. ఆకాంక్షిస్తూ..

సదా సంఘసేవలో

**పర్వతి సత్యనారాయణ**

జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి

పి.ఆర్.టి.యు. ఆదిలాబాద్.

To
The District Educational Officer,
A D I L A B A D.

Sir,

Sub:- SSC Public Examination March, 2014 – Suspension of teachers who are posted for Examination duty for SSC – Representation to drop the allegations and treatment of suspension period as on duty – Reg.

On behalf of PRTU District Branch Adilabad we would like to state that several teachers who are on SSC Examination duty are placed under suspension on alleged ground that they have not performed their legitimate duties and committed the following irregularities.

1.Not removed the forbidden material from the exam writing candidates in his room.
2.Failed to keep the candidates silence.
3.Failed to control the copying in room.
4.No control over the exam writing candidates in the room.

**On keen observation of the above allegations which are common to all the suspended teachers, it is revealed that the irregularities are same in all the cases though the malpractice cases are booked on different dates, in different centres by different flying squads. If there is an atmosphere of copying in the centres, the situation varies from place to place, centre to centre, day to day and varies from squad to squad. But showing the common alleged irregularities is clearly a planned attack on teachers in Adilabad district**. We feel that the educational administration in the district is chasing and haunting the teaching community to find out minute mistakes to place them under suspension. It is a matter of concern that non-attending meetings for valid reasons, non-submission of some information which is not available with the Headmasters/Mandal Educational Officers are becoming reasons for placing teachers, Headmasters and Mandal Educational Officers under suspension.

Now coming to the allegations for suspending invigilating teachers which cannot be a cause or reason for suspension. The first common allegation is that the invigilator has not removed forbidden material from the candidates. Our first objection is that, under what provision of rule or under which guideline the invigilators are authorised to remove forbidden material. At the best the invigilating teachers can instruct or warn the candidates to remove the forbidden material if any with them. All the invigilators have been warning or instructing the candidates to remove forbidden material. They do so. There is no lapse or irregularities on the part of invigilating teachers. Even though if the authorities feel that the invigilators should check the dresses or clothes worn by the candidates, does this provision has any support of rule. Some mute questions arise from this situation that whether male teachers are authorised to check the girl students touching their body. Whether women teachers are authorised to check the boys' students touching their body. Is it desirable or permissible or

authorised to check the clothes worn by candidates touching their body of different gender? Even parents who gave birth to their children will not touch their body at the teenage. Touching of the body of teenage children even by parents more particularly of the children belonging to different gender is not our culture. Neither law nor any rule allows doing so. But you are placing the teachers under suspension for doing the lawful things or not doing unlawful things. This situation is matter of serious concern not only to the teaching community but also to the entire society. In all the cases of suspension the situation as under;

1.In most of the cases the forbidden material was found with girl students where invigilator is a male teacher.

2.In some of the cases the forbidden material is found with boy candidate where invigilator is female teacher.

3.In some of the cases the invigilator himself/herself found the copying and presented the copied candidate to the Chief Superintendent for booking a malpractice case.

From the above situations stated supra, it is an admitted fact that the authorities are placing teachers under suspension even though they are vigilant in examination room and preventing copying by booking malpractice cases and also suspending the teachers even though they are not authorised to touch the body of the students belonging to different gender. It seems and confirms that the authorities are made up their mind somehow, to harass the teachers even though there are no valid grounds. The teachers are made scapegoats to present a picture to the society that the authorities are maintaining strict vigilance but giving a different or incorrect picture that the teachers are liberal towards malpractice. This entire situation is objectionable to the organisations of teachers and also to the teaching community. We would only request the authorities to desist from this kind of attitude.

Yours faithfully

**(DARATLA JEEVAN)**
PRESIDENT

**(PARVATHI SATYANARAYANA)**
GENERAL SECRETARY

**Copies submitted to:**

1. The District Collector, Adilabad.
2. The Regional Joint Director of School Education, Warangal.
3. The Director for Govt. Exam, Govt. of Telangana State, Hyd.
4. Sri.P.Venkat Reddy, State President, PRTUTS, Hyderabad.
5. The Hon'ble Minister for Forests & BC Welfare Govt. of T.S.
6. The Hon'ble Minister for Law, Endowment & Housing Govt. of T.S.

**To Receive Free SMS from PRTU-Adilabad.** TYPE IN YOUR MOBILE
- START send to 9248948837
- FOLLOW PRTUADILABAD send to 9248948837
- @FOLLOW PARVATHIPRTU send to 51115

# PROGRESSIVE RECOGNISED TEACHERS UNION (T.S.)

## District Branch : Adilabad

## Income and Expenditure Statement

## From31.08.2014 to 31.01.2015


| Sl. No. | INCOME | Amount | Sl. No. | EXPENDITURE | Amount |
|---|---|---|---|---|---|
| 1 | Opening Balance | **87,686.00** | 1 | Printing & Postage | **3,860-00** |
| 2 | Building Rent | **30,010.00** | 2 | Stationery, DTP &Xerox | **4,309-00** |
| 3 | Advance from Ramesh | **1,00,000.00** | 3 | General Secretary Report | **20,000-00** |
| 4 | Membership from Mandals | **2,63,460.00** | 4 | Electricity Bill | **4,706-00** |
| 5 | Bank Interest | **449.00** | 5 | Phone Bill(Land, Pre. & Gen.Sec) | **8,817-00** |
| 6 | General Secretary Report (Ads) | **15,000-00** | 6 | President | **6,700-00** |
| | | | 7 | General Secretary | **7,000-00** |
| | | | 8 | Salary to Kishan(05months) | **42,000-00** |
| | | | 9 | News Paper Bill | **5,450-00** |
| | | | 10 | Building Maintenance | **14,585-00** |
| | | | 11 | Bonus to Kishan | **8,000-00** |
| | | | 12 | Membership State Share | **2,62,528-00** |
| | | | 13 | TA & DA(Pre. & Gen.Sec) | **26,000-00** |
| | | | 14 | Carram Board | **3,000-00** |
| | | | 15 | Television | **5,000-00** |
| | | | 16 | Flex Baners | **6,000-00** |
| | | | 17 | Divisional Meetings | **19,610-00** |
| | | | 18 | Free Dairies | **21,000-00** |
| | | | 19 | Transport Charges | **1,200-00** |
| | | | 20 | Others | **7,530-00** |
| | | | 21 | Closing Balance | **19,310.00** |
| | **TOTAL** | **4,96,605.00** | | **TOTAL** | **4,96,605.00** |

**Daratla Jeevan**
President

**Parvathi Satyanarayana**
General Secretary

# ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ - తెలంగాణ రాష్ట్రం

## 2015 కాలసూచి ఆవిష్కరణ




**PRTU** ఆదిలాబాద్ జిల్లా కాలసూచికను విడుదల చేస్తున్న రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, శ్రీ జోగు రామన్న, ప్రభుత్వ ప్రతినిధి శ్రీ నల్లాల ఓదేలు, శాసన సభ్యులు శ్రీ ఎన్. దివాకర్ రావు, శ్రీ.డి.చిన్నయ్య, శ్రీ జి.విఠల్ రెడ్డి,రాష్ట్ర సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ పి. వెంకట్ రెడ్డి, శ్రీ పి. సరోత్తం రెడ్డి, శాసనమండలి సభ్యులు శ్రీ కె. జనార్ధన్ రెడ్డి, శ్రీ పూల రవీందర్ & AITO చైర్మన్ శ్రీ బి.మోహన్ రెడ్డి గారలు

Ptd by ...est Graphics,Mncl-9618955625